దేవతా వస్త్రాలు

పాంచాలి

సింగ భూపాలురంగారి రాణీవాసం చాలా సందడిగా ఉంది. పసందుగా కనులకు విందు కూర్చేట్టుగా ఉంది. మందయానలు అందంగా తిరుగాడు తున్నారు. శిల్పులు చిత్రకారులు అందంగా తీర్చి దిద్దిన శిల్పాలు చిత్రాలు. పాతకొత్తల మేలుకలయకను తలపుకు తెస్తున్నాయి.

అంగనా మణులు రంగ వల్లరులలో వారి వారి శృంగార రసస్రపుత తేటతెల్లం చేస్తున్నాయి. ముద్దరాళ్ళు ముద్దు ముద్దుగా మాటాడుతూ, ఏదో తీరుక లేని పనుల్లో ఉన్నట్టు అటూ యిటూ నడయాడు తున్నారు.

వెలుపల ద్వారం ముందు పల్లకీ ఆగి ఉంది. బోంయీలు అనుజ్ఞకోసం వేచిఉన్నారు.

రాణీవాసంలో నుండి, మహీపతులంగారి పట్టమహిషిణీ, విధూషిణీ మణులు వెంట రాగా అల్ల అల్లన వచ్చి పల్లకీలో ఆసీను లయ్యారు. బోయీలు మేనాను ఎత్తుకున్నారు. అందలం సాగింది. దాని వెనుక ముందులు పోటు బంట్లు నడుస్తున్నారు.

పల్లకీ అలా సాగిపోగానె; హడావిడిగా తిరుగుతున్న దాసీజనం, కాస్త అటూయిటూ గాలి పీల్చుకొంటూ కబుర్లలోనికి దిగారు.

ఒకతె వయ్యారంగా "ఏమే కీరవాణీ! మహారాణులంగారే స్వయంగా పిల్వడానికి బయలుదేరారు. పోతన గారంత ఘనులా? లేక! సామంత శ్రీమంతులా? యేమిటీ? యిందులోని విషయం?" అన్నది.

అది విన్న ప్రక్క పరిచారిక ముక్కుమీద వేలుంచి' "మధూలికా! మనకేం తెలుస్తుంది? సర్వజ్ఞ రావు సింగ నరపాల దేవేరులే బయలుదేరారంటె ఏదో గొప్ప విశేషమే ఉంటుంది" అన్నది.

"ఆఁ! ఆఁ! మరీ అంత ఆశ్చర్యపోకు. అది శ్రీనాధ కవి సార్వభౌముల వారి విర్వాకం తన చెల్లిలింగారికి సామంత గౌరవాలందించాలని"

"అమ్మక చల్లా! అంతవరకేనా విశు పడుతున్నది! దీని వెనుక ఉన్న అసలు విషయం వీరికీ తెలియదూ! అది మహాకవుల మాయాదారి యెత్తుగడ!" అంది.

"ఏమిటంటావ్ ?"

"పోనిస్తూ మనకేలనా గొడవ. అయినా అడిగినావు గనక పోతనామాత్యుల వారు, తన భాగవతాన్ని నరాంకితం చేయనని మొరాయించాడు సర్వజ్ఞులు సార్వభౌములు జంటగా వెళ్ళి అడిగితే! ఇమ్మనుజేశ్వరాధముల కిమ్మను అన్నారు. అటువంటి కవుల పంచకు దేవేరులనే పంపడంలో ఏంత విషయం దాగి ఉందో యోచించు" అన్నది ప్రక్క ప్రక్కల ఎవరైనా తమ ప్రసంగం వింటున్నారా అని అటూ యిటూ చూస్తూ.

"నరపాలురు మహాకవులూ నాయి! వారి చిత్తం మనలాటి వారికి విధిత మౌతుందా? దానిని గూర్చి కొందల మందడం యేమిటి? చేటికా ప్రవృత్తికే నీరెత్తి రావచ్చు మనకేల ?' అన్నది వింటున్న పరిచారిక.

రెండో పరిచారిక వాగుడుకాయ. అది ఊరకే ఉండే వల్కేంగలది గాదు. "అందుకు కాదే! అయినా ఆయనకేం మడులూ మాన్యాలూ ఉన్నాయా? అమాటనే అన్నారుట శ్రీనాధులంగారు. "కొమ్మని ఈ యరె వియ్యార్న్మిమ్మనా దున్నంగ నేల యిట్టి మహాత్ముల్" ! అది వినికూడా "సమ్మతితో శ్రీహరి కిచ్చి చెప్పె నీ బమ్మెర పోతరాజొకడు భాగవతంబు" అన్నాట్ట.

"అసలు విషయం అది అయ్యి ఉండదు."

"నాకు తెలియదు! పలికెడిది భాగవతం. పలికించెడు వాడు రామభద్రుడు. పలికిన భవహరం మరో కథలు పలకడం దేని కన్నాట్ట"

"ఐనా మనకేందుకే! దొరసానులంగారు వచ్చేలోగా నేను ఆ గంధం తీయడం పూర్తి చెయ్యాలి పద పద కాలం మించిపోతోంది కార్యాలలాగే ఉన్నాయి."

"అహో! మరచాను. కలభాషిణి నీకుం జాలకు నీళ్ళు బోయాలన్నది మరచాను. నడు నడూ, ఆవల ప్రొద్దు జాగవుతుంది. ఎటూ పొదరింట దానితో పోరు తప్పదు." అంటూ తిరిగి ఎవరి పనుల్లోకి వారు వెళ్ళిపోయారు పరిచారికలు.

ఇక బయలుదేరిన పల్లకీ పోతనామాత్యుల వారి పర్ణకుటీరం చేరింది.

అందలం యింటి ముందు ఆగగానే, భటులు వేగిరంవెళ్ళి దేవేరులంగారి ఆగమనం అమాత్యుల వారి అర్ధాంగికి విన్నవించారు.

ఆ మాట వినగానే పోతనామాత్యుల భార్య దిగ్భ్రమ జెందారు. ఆ తర్వాత ఇది భ్రాంతి కాదు కదాని యోచించి ఆశ్చర్య పోయారు. ఆశ్చర్యంలో నుండి తేరుకొని, ఆతురతగా చిరుగుల చేలం సరిచేసుకొంటూ పయ్యదతో ఒంటినంతా కప్పుకొంటూ, గడప దాటి గబ గబా ఎదురు వెళ్ళి పల్లకీ ముందు నిలిచి మహారాణులంగారికి స్వాగతం పలుకుతున్నట్టు 'ఎంతటి అదృష్టం! లోనికి వచ్చి విడిది పావనం చేయండమ్మా!' అన్నారు.

ప్రభిణీమణి చిరు మందహాసంతో వేలు కలిపి పల్లకీ దిగి ఆమెతో పాటుగా మందంగా అందంగా నడిచి పర్ణశాల పంచలోనికివచ్చారు.

పోతనామాత్యుల అర్ధాంగం ఆదుర్దాగా లోనికి వెళ్ళి ముక్కాలు పీటమీద తాళపత్రాలను ప్రక్కనుంచి దానిని తెచ్చి, దేవేరులను అలంకరించమన్నట్లుగా చూచి తిరిగి ప్రక్క వాటాలోనికి వెళ్ళి చిలికి చేసిన తామ్రపు చెంబుతో నీరు తెచ్చి కంచు పళ్ళెరం పాదాల ముందుంచి, పయ్యదను నడుముకు దోపుకుంది.

అంతా గమనిస్తున్న మహారాణులంగారు మెల్లగా సన్నగా సన్నాయి మీటినట్టుగా:

"అయ్యో! అమ్మణీ! అంతటి మర్యాద లెందులకమ్మా! నీ యింట నేను మహారాణిని గానమ్మా! అమాత్య పదం అభిజాత్యం. పోతనామాత్యుల అర్ధాంగివి. నీ యెదుట నా ప్రభ్వీణిత్యం యేమిటి. కవి సార్వభౌముల అనుంగు చెల్లెలివి. ఏ విధంగా చూచినా పాదోదకం అందుకోవలసిందేగాని, అందించ డానికి కాదమ్మా! ఆఁ! దానికేమిటి గాని, రేపు మా పుట్టిన దినం. మీరంతా వచ్చి పాల్గొని మా సపర్యలంది ఆశీర్వదించమని కోరవచ్చాను. కవి పుంగవులు యింటలేరా?!" అన్నది.

"ఆఁ! హాలికులిలు చేరు వేళాయనమ్మా! అదుగో మాటలోనే వస్తున్నారు." ఇంటి ముందు గంటల మోత వినిపించింది. మహారాణులంవారు తల త్రిప్పారు. పోతనామాత్యుడు పంచలో నాగలినిదించి గంటలను నేలమీద ఉంచి, నందికేశులను ప్రక్క కట్టు కొయ్యలకు కట్టి బావి ప్రక్కనున్న గాబులోని నీటిలో కాళ్ళూ చేతులు ముఖం కడుక్కొని, నోటి నీరు పుక్కిలించి, ప్రక్కకు చూచి, తలపాగా దులిపి ముఖం తుడుచుకొంటూ పంచలోనికి వచ్చి దేవేరులను చూచి అలాగే నిలబడిపోయారు. ఈలోగా మహారాణులంగారు లేవడం. అప్రయత్నంగా రెండు హస్తాలు ఒకటి గావడం మస్తకం మర్యాద సూచకంగా వంగడం జరిగింది.

కవిగారి రెండు చేతులు పైకి లేచాయి. 'దీర్ఘసుమంగళీభవ. మహారాణులం గూర్చి విన్నాను. చాలా సంతోషం. నేడు కనులారా కన్నాను యశోదా దేవకీలలాముల లాగా. చిరకీర్తి నార్జించండి. ఈ నాడు మా యిల్లు పావనమైంది. ఆసీనులవ్వమ్మా!' అన్నారు.

ఆ మాటలకు దేవేరులు ఒళ్ళు పులకరించింది. మైగగుర్పాటు నందింది. రాముని గన్న శబరివలె, అనసూయనుగన్న జానకివలె అలాగే అలాగే నిలువు నిలువునా నిలిచి పోయింది ఏదో ఆనందం, ఏదో తృప్తి దానికి పదంలేదు. ఆ భావాన్ని అందిన ఆకాశానికి, ఆవేశానికి, ఆర్ద్రతకు ఏమనాలో తెలియని తృప్తి, తప్త భక్త్యావేశంలోనే ఉండిపోయింది. తన్ను తాను మరచిపోయిందామె: ఏమంటుందో తెలియకుండా, అచ్చ తెలుగు ఆడపడుచులాగా.

"చిన్న విన్నపం అన్నలంగారూ!" అంది. అది ఎలా అన్నదో ఎలా అనాలని అనిపించిందో ఆమెకే తెలియదు.

పోతనామాత్యులు తలనెత్తి చూచారు, ఏమిటన్నట్లుగా.

"రేపటి మా పుట్టినరోజు. అవ్వేడుకను దగ్గరుండి జరిపించి, తిలకించి ఆశీర్వదించగా..." మాట నోటిలోనే ఉంది.

"బాగుతల్లీ! చాలా మంచిది. మీ కోరిక నెరవేరుతుంది. కవి సార్వభౌముల చెల్లెలు మీకొద్దికగా నిలుస్తుంది. ఇంక నేనంటారా! అటు రామ కార్యం, ఇటు ఆయన కోడలి కార్యం నెరవేర్చాలికదమ్మా'" అన్నాడు పోతనామాత్యుడు చాలా మామూలుగా.

"కోడలు... కోడలు..." అని యేదో అడగబోయారు మహారాణులంగారు.

"సరస్వతీదేవి. అదేనమ్మా! కావ్య రచనా వ్యవహారం."

ఆ తర్వాత మహారాణులంగారు, పోతనగారి వద్ద, ఆయన భార్య వద్ద శలవు దీసుకొని, పల్లకీ నధిరోహించారు. అందలం మెల్లగా మెల మెల్లగా సాగిపోయింది, ముందువెనుకలు పోటు భంట్లు కాపుతో.

దేవతార్చన గదిలో గామగనూనె చెక్క

వెలుగుతోంది. దాని వాసన మందంగా మత్తుగా నాల్గు వంకలకూ దూర దూరాలు గాలి పాయంతో సాగిపోతోంది.

పోతనామాత్యుడు తాటియాకుల మీద గంటంతో యేదో లోలోన అనుకుంటూ దాని వెలుగులో వ్రాస్తున్నాడు.

ఆయన కుమారుడు మల్లన ఆరుబైట మంచంమ్మీద నిద్ర రాక అటూ యిటూ దొర్లుతున్నాడు

వంటగదిలో పోతనగారి భార్య పాత్రల వేవో సర్దుతోంది

"అర్ధాంతరంగా ఆమె వచ్చి పిలిచింది. సరే అన్నారు... ఎలా వెళ్లడం?" అంది, అది అటు స్వగతంలా, యిటు పోతనగారు వినాలనీ

పై మాటలు పోతనామాత్యులు విని కూడా ఆయన రాతపనిలో ఆయన పట్టించు కోలేదు గంటం ఆకులమీద గరగరసద్దు చేస్తూ జరిగిపోతోంది, ఆరుణమ సమిలతున్నట్టుగా.

"ముగిసిపు కొచ్చాక కూడా ఈ తెగవరి తనం యేమిటి? ఎలా పంపాలని ఎలా వెళ్ల మనాలని? నలుగురో అవమానం అటు అలివిమాలిన గౌరవంతో అన్నగారు అందలాల మీద ఊరేగుతూ ఉన్నపాటు, ఇటుఇక్కడేమో, ఆత్మాభిమానంతో హలంతో పొలం దున్ని

దేవతా వస్త్రాలు

గింజలు పిసికి కిస్తూ గడ్డి తింటున్న గడ్డు తనం. మహారాజులంగారికి యెరుక పరచాలని కాకపోతే యేమిటీ మానం?" అంది విసరుగా.

గంటం క్రిందబెట్టి చేతి వేళ్లు మెటికలు విరచుకొంటూ పోతనామాత్యుడు భార్య వంక చూస్తూ,

"అమ్మీ! ఏమిటో అంటున్నట్టున్నావు" అన్నాడు

"ఆఁ! అనడానికేముంది?, అన్నా వినడానికెవరున్నారు? మొగుడున్నాడు సరేసరి! మొనగాడున్నాడు కదా కన్నబిడ్డ. ఐనా! నా పిచ్చిగాని, చేసుకున్నవారికి చేసుకున్నంత. పూజకొంది పురుషుడు దానంకొందికి బిడ్డలు అన్నారు కోరి నోములు నోచిన నాలాటి వారి కోరికలు కొలకరాని కొయ్యలుగాక తీరుతాయా? యేమిటి?" అంది అంతా అన్యాపదేశంగా జరిగిపోతోంది ఆమె వాలకం

మల్లన మంచంమీద లేచి కూర్చుని "అమ్మా! యింతకూ యేమిటీ? నీవనేది?" అన్నాడు ఆవలింతను అణచుకొంటూ

"ఆఁ! అదీ వరస! రామాయణం అంతా విని రాముడికి సీత యేమవుతుంది? అన్నాట్ట వెనకటికి ఇంతదాకా కంచంలో అన్నంవడ్డిస్తూ నేను చెప్పినదంతా యేమిటి? మంచంలో నడుంవాల్చి, మళ్లీ మొదలడుగు తున్నావు. అవునులే మల్లన్నా! నాన్నకు తగ్గ కుమారుడివి" అంది

"చెప్పాను కదమ్మా! వెళడం మానేస్తే సరిపోలేదా అని అసలు మామయ్య మనను అవమానించాలనే ఈ పన్నుగడ పన్నాడు, ఆయన మాట కాదన్నామని, కృతి తిరస్క రించామని, ఇలా వీళ్లను అవమానించాలని చూస్తున్నాడు అదను దొరకింది ఆహ్వానం పేరుతో నలుగురిలో మన లేమిని చూపి నగుబాటు జేయాలని అదీ ఆయన ఎత్తు" అన్నాడు

"అమ్మీ! నీకు వెళాలని ఉందా?" అని అడిగాడు పోతన రెండు చేతుల వేళ్లు ఒకసారి వంచి చూచుకొని.

"ఇది మరీ బావుంది వెళాలని వుందా? ఆడదానిని కాదా? అంతఃపురాలలో తిరగాలని అందలాలు యెక్కాలని కోరికలు తీరవు చంపుకుంటాం! అన్నగారు అందించిన అవకాశం అందరిలా అందమైన చాలు చూడాలని సంబరాలు తిలకించాలని, నలుగురాడంగుల్లో మసలాలని, అన్నగారి గౌరవ మర్యాదలు

చలికాలంలో వెచ్చదనం అనుభవించండి
కేసరి జీవన్
సేవించండి
శుద్ధమైన కేసరి కల్గిన స్వాదిష్టమైన టానిక్
సంవత్సరం పొడుగునా ఆరోగ్యవంతంగా ఉంచుతుంది
★ శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది
★ దగ్గు, జలుబును అరికట్టుతుంది
★ శారీరక, మానసిక అలసట, అశాంతిని తగ్గిస్తుంది
★ రోజంతా శక్తివంతంగా వుండటానికి తోడ్పడుతుంది

ఉపయోగకరమైన క్రొత్త ప్యాక్‌లో
జండు
3 BROTHERS/ZKJ/12881 TEL

దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం

దురభ్యాసములకు లోనై,
దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోస్టు ద్వారా వరిబీజం(బుడ్డ)
ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు (A.P.)

పవిత్ర రుద్రాక్ష

1 నుం. 14 ముఖములుగల ఎక్కువ రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగు జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠ రత్నాల రాళ్ళు, లభించును కోరినవారికి సరళపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT-131001

BAIDYANATH AYURVED BHAWAN CALCUTTA

బైద్యనాథ్
చ్యవన్‌ప్రాశ్
స్పెషల్

- శరీర కండరములను బలపరుచును. శక్తివంతముగా చేయును.
- శరీరమునకు శక్తిని ప్రసాదించి రోగ క్షమతను కలుగచేసి, పునరుజ్జీవనము కలుగ చేయును.
- దగ్గు, జలుబు మొదలగు శ్వాసకోశ వ్యాధులనుండి కాపాడును.
- పాండు, మరియు కాల్షియం తగ్గుదలలో అత్యంత ప్రయోజనకారిగా నుండును.
- సహజమైన వనమూలికలచే తయారు చేయబడి నందున సులభముగా జీర్ణమగును.

కుటుంబాని కంతటికీ
ఉత్తమమైన ఆయుర్వేద టానిక్

INTERMARK/CHS/187

దేవతా వస్త్రాలు

కళ్ళారా చూడాలనిపిస్తా ఉండదా? ఆడ పుట్టుకకు కట్టుకున్నవారి పంచలో లేక పోయినాపుట్టింటివారి ముచ్చటలు...'' అంది.

''మంచిది. అంతేకదా ? వెళ్ళాలిని ఉంది. అంటావు'' అన్నాడు, పోతన.

''ఆఁ! ఈ చీని చీనాంబరాలు, కాశ్మీర శాలువలు కప్పుకొని అంతఃపుర కాంతల మధ్య మసలటం, అన్నంత తేలిక కాదు. హంసల్లో కాకిలా తిరిగి రమ్మంటారా? తగుదునమ్మా యని!''

మంచంలోని మల్లన ''అదేమిటమ్మా! మనకున్నది మనం కట్టుకొని వెళతాం''

''అంతేలే !''

''అమ్మీ! ఇంతకు నీవనేది యేమిటో స్పష్టంగా చెప్పు'' అన్నాడు పోతన మధ్యలో.

''అనేదేముంది? నగలూ, మాన్యాలూ, మాణిక్యాలూ అడిగానా? అడిగితే తీర్చేట్లు'' అంది

''సరేలే అమ్మీ! వెళుదువుగాని. ఏ కొరతా లేకుండా నలుగురులో సమానంగా, మర్యాదగా మసలి వదువుగాని. మీ అన్నగారి గురు గౌరవం తరగకుండా పోయి వద్దువుగాని. నీ వన్నట్లు ఏ కోరిక కోరావు గనక. కాపురానికి వచ్చిన దాది కోరిన కోరిక యిదొక్కటేకదా తీర్చుకొందువుగాని కొదువ లేకుండా. సరేనా'' అన్నాడు పోతన ఒక నిర్ణయానికి వచ్చినట్లు.

''ఆఁ! ఆఁ! ఏమున్నదని? రేయి గడవగానే ఆకసం నుండి ఊడి పడతాయా? జలతారు పట్టుపుట్టాలు. ఏమిటో అంతా అయోమయం'' అంటూ పయ్యదతో చాపను దులిపి దానిమీదనే నడుం వాల్చింది పోతనగారి పాదాల దగ్గర

''సరే! నిద్దుర కూరు, ఉదయం ఆలోచిద్దాం'' అని తిరిగి గంటం అందుకొని రాయడం సాగించారు. నోటిలో మననం చేయ సాగారు రాస్తూ—

ఘనుడా! భూసురు .. ఘనుడా భూసురు డేగెనో. ఆఁ... నడుమ...నడుమ...అంటూ పద్యం గరగరా తెగిపోతోంది ఆకుమీద ...

ఆమె వింటూ ఆవులించింది. ఆయన అలాగే రాస్తున్నాడు. మల్లన గురక ఆయనే ఆకుల మీద రాసే సవ్వడికి లయగా ఉంది ఆ సద్దు దూర దూరాలకు గాలి సాయంతో ప్రయాణిస్తోంది.

తెల వారింది, కోళ్ళు కూసాయి.

* * *

ప్రొద్దు బారెడుకు పైగా ఎగప్రాకింది. పోతనామాత్యుల పర్ణకుటీరం ముందు, శింగభూపాలురంగారి ముత్యాల పల్లకీ దించబడి ఉంది బోయీలు పంచలో విశ్రాంతిగా కూర్చుని ఏవో సొదు పోక కబుర్లాడుకొంటున్నారు.

బల్లాలు పట్టుకొని యిద్దరు భటులు వాకిలిలో నిలబడి ఉన్నారు

లోపలి గదిలో కవిగారి అర్ధాంగం కాలు కాలిన పిల్లిలా అటూయిటు నిలువలేక కూర్చోలేక - ఏమీ పాలుపోక, ఆరాటంతో తిరుగాడసాగింది

ఆమెకు ఆ క్షణం బిగ్గరగా యేడుద్దామా! అనిపించింది. ఎవరినైనా తిడదామా ? లేక కొడదామా ? ఇంకేదేనా చేద్దామా ? అనిపిస్తోంది — ఏంచేయాలో తోచడంలేదు. ఏం చేద్దామన్నా పాలుపోడంలేదు

అటూయిటూ యిటూఅటూ ఇంటిలోనే తిరుగాడ సాగింది. ఎంత యిల్లు ? నాలు గడుగులు వేస్తే ఈ గోడ తగులుతుంది. అటు నాలుగడుగులు వేస్తే ఆ గోడ అడ్డు వస్తోంది. ఆమెకు అంతా అయోమయంగా ఉంది.

అంతలో ఆమెకు ద్వారంలో నుండి దూరంగా వార్త అందుకొని వస్తోన్న పోతనామాత్యుల కనిపించారు

అయన కంటపడగానే " వడవరేం ? " అనిపించింది

ఏన్నడిచి ఏంవచ్చినా చేయి గలిగింది యేమిటి ? వచ్చి యేంచేస్తారు ? వాళ్లను వెళ్లి రమ్మంటారు అంతేగా ? పోనీలే అదేనా కాని ఏదో నిరాశ ఏదో ఆశ ఏదో తెలియని ఆవేశం కలుగుతున్నాయి.

అయన రావడంచూచిన భటులు అటూ యిటూ తత్తరంగా అదిగో వస్తున్నారు, అని తారట్లాడరు.

పల్లకీ బోయీలు ఒక్కసారి ఒళ్లు విరుచుకొని లేచి నిలచారు.

పోతనామాత్యులు ప్రక్కనున్న బావిలోని నీరు చేదుకొని కాళ్ళు ముఖం కడుక్కొని లోనికివస్తూ పంచలోఉన్న భటులను చూచి, "ఎంతసేపయ్యింది ? నాయనా ! వచ్చి" అన్నారు.

"ఆఁ ! ఆఁ!' అని యేదో చెప్పబోయారు!

అందులపు బోయీలో "నేంవచ్చాకనే మీకు వార్త నంపాం బాబుగారూ !"అన్నాడు ఒకడు

"అహా" అంటూ లోనికి వెళ్ళారు పోతనగారు.

కవిగారి అర్ధాంగం ఆగ్రహంగా ఆర్రంగా చేతకాని తనమంతా ముఖంలో మాటల్లో పూర్తిగా నింపి "ఇప్పుడేంచేసేట్టు ? అందలం వచ్చి ఇంటిముందాగింది" అన్నది

"వెళ్లడానికాయత్తమైనట్లేగా"అన్నాడు పోతనగారు నింపాదిగా, నిదానంగా ఏదో అంటున్నట్టు!

"ఏం చూచుకొని ? ఏముందని ? ఈ చిరుగుపాతలతో..." అని యింకా యేదో అనబోయింది.

పోతన నిర్వికారంగా నిష్ఫలంగా పెదవుల మీద చిరునవ్వు లొలికిస్తూ "అమ్మీ! ఎందుకే అంత ఆవేశపడతావు? ఆ తాళపత్ర గ్రంధాలుంచే మందసంలో నీక్కావలసిన వన్నీ ఉన్నాయి. అలంకరించుకొని బయలుదేరు. నేను పొలం వెళ్లేప్పుడు చెప్పి వెళదామని అనుకుంటూనే ఏదో ఆలోచనలో చెప్పకుండా వెళ్లిపోయాను వెళ్లు అలంకరించుకో. పల్లకి వచ్చి తడవైనట్టుగా ఉంది. నీవు అక్కడకు అపరాహ్ణానికి ముందే చేరతావులే" అన్నాడు ఏదో! ఎవరికో! ఏమిటో చెపుతున్నట్టు! ఏమీ తొణక్కుండా!

ఆమె ఆత్రంగా దేవతార్చన గదిలోకి వెళ్లి, కావడి పెట్టె తెరిచింది అంతే! ప్రాణంలా బొమ్మలా మారిపోయింది. నోట మాట రాలేదు ఏమండీ ! అందామనుకొంది ఆనందంలో అనలేక పోయింది. "ఇదిగో!" అని పిలుద్దామనుకొంది. కంఠం గాద్గదికమై పోయింది పరవశంతో చిందులు వేద్దామనిపించింది. శరీరం పారవశ్యంతో వశందప్పిపోయింది

చందువా పెట్టెలోని సారెచీరెలన్నీ ప్రక్కకి తీసింది కళ్ళు జిగేలుమన్నాయి. వాటి ఏం చేయాలో తోచడంలేదు. ఎలా అలంకరించుకోవాలో పాలుపోవుంది కాదు ఆమెకు తెలియకుండానే నగలు, చీరెలూ వెలికి తీసి ఒకోటి ప్రక్కనుంచింది ఆ పెట్టెలో అన్ని వుంటాయనిగాని ఉండొచ్చనిగాని ఉండడానికి వీలుందానిగాని అవి అందులో ఎలా ఇమిడి ఉన్నాయనిగని ఆమె ఊహకు రాలేదు. అక్ష యంగా లేసినకొలది వస్తున్నాయి.

అలాగే పాలుపోని స్థితిలోనే ఉండి అప్ర యత్నంగా "ఒకసారి ఇలా వస్తారా?" అది అనాలని అన్నానని అనుకొంది గొంతునుండి ఆ పలుకులు వెలికి నిజంగా రాలేదు క్షణం చూచింది ఈసారి బాగా ఒళ్ళు తెలిసి లోకంలోకి వచ్చి "ఇదిగో మిమ్మల్నే ఒకసారిలా వస్తారా?" అంది.

అది పోతనగారికి వినిపించింది. ఆయన అక్కడనే "అమ్మీ ! పిలిచావా?" అన్నాడు.

"ఆఁ !"అన్నదామె యధాస్థితికి వచ్చింది. ఆయన రాగానే చాలా అడగాలనుకుంది.

పోతనామాత్యులు లోనికివచ్చారు. గదంతా చీరెలతో నగలతో నిండి ఉంది

అన్నీచూచి ఆంతర్గ్రహించి "ఇంకా అలాగే ఉన్నావేం అమ్మీ ! త్వరగా తెమిలిరా !" అన్నాడు అప్పుడు కూడా ఆయన ముఖంలో ప్రశాంతత అలాగే ఉంది ఆ ముఖంలోకి చూస్తూ ఏమనాలో పాలుపోక, "ఇవన్నీ ...



ఇవన్నీ, ... అలంకరించుకోడానికి, చేతకాలేద నాలా ? ఏక్కడివనాలా? ఎలావచ్చాయనాలా ? ఏడువారాల నగలూ చీని చీనాంబరాలు, కంచుకాలు, ఎన్ని తీసినా తరగని, ఈ సరం జామా ఏమిటనాలా ? అసలు వాటిని ఏప్పుడైనా చూచిందా ఆమె మాత్రంగాదు ఏవ్వరైనా ఏప్పుడు చూచారు ఏక్కడ చూచారు. కనీసం కట్టుకొని పెట్టుకున్న వారినైనా చూచి వుంటారా ?'' అలాగే ఏమనాలో ఏమడగాలో లోచక నిలువు గ్రుడ్లతో నిల్చబడింది.

ఆయన గ్రహించాడు. ''అమ్మీ! త్వరగా అలంకరించుకొని ప్రయాణంగా, వేళ మారుతున్నది'' అన్నాడు.

'ఏవి ? యెలా ? అలంకరించుకోవాలో తెలియడంలేదండీ !'' అంది ఆ మాటలో తన చేతగానితనం స్పష్టంగా తెలితి మాటల్లో అంతకన్నా ఎలా చెప్పాలో తెలియక

పోతన తల నూపి ''నీ యిష్టం వచ్చినట్టు అలంకరించుకో. ఏవి కావాలో వాటిని ధరించు అమ్మీ!'' అన్నాడు

''బాగుంది. ఏది యెక్కడ అమర్చుకోవాలో నాకు తెలిస్తేకదూ ఏవి కాళ్ళకో ఏవి చేతులకో, ఏది యేదో తెలియడంలేదే!'' అంది దీనంగా !

పోతనామాత్యుడే – చేతికందిన చీరె అందుకొని కట్టబెట్టి కంచుకం తొడిగి – అందిన నగను అందినట్టు అలంకరించాడు. ఆ అలంకరణ సర్వపదప్రౌఢవ్యాకరణాలంకారచందః శాస్త్రంలా సర్వాలంకార శోభితంగా ఉంది.

ఆమె నమ్రమనుండి మెత్తని పాదాలవరకూ: అందాలు సందాలు చేసుకొని చిందులు తొక్కాయి. అందెల రవళిలో: ఆయన అన్నీ అలంకరించి ఒక్కసారి క్రింది నుండి పైదాకా చూచి, తృప్తిగా తలయూచి, ''వెళ్ళిరా! అమ్మీ! ఏ రాజవంగడంలోని పడతికి తీసిపోవు నీ అన్న గురుగౌరవం – పేరోలగంలో ఇనుమడిస్తుంది, వెళ్ళిరా! అమ్మీ!'' ఒక్క మాట అన్నాడు. ఆమె ఒక్కసారి రాజసంగా చూచింది. పోతనామాత్యులు ఆమె కన్నుల లోనికి చూడలేకపోయినాడు. ఏదో శక్తి అనంత గుప్తమైనది దీప్తమైనది – గోచరించింది.

''అంతఃపురాంగనల మంతనాలు పట్టించుకోకు. నీ కన్నుల్లోనే తెలుస్తుంది, రాచరికం. రచ్చకెక్కాక కచ్చదారే ఉచ్చరించే

దేవతావస్త్రాలు

విధాయకం నేర్పువాయని. శుభం కలుగుతుంది వెళ్ళిరా అమ్మీ వెళ్ళిరా– వేళ మారుతుంది.'' అని మెల్లగా ఆ గదిని దాటించి వెలుపలకి నడిపించాడు

ఆమె ఒకో అడుగు వేస్తోంది, పల్లకీ వంకకు ఈ బెల పోటుగాళ్ళు – ఆమెను చూడలేకపోతున్నారు చూస్తున్నారు. వారికి ఏదో భయం-భక్తి గౌరవం ఆ మూడింటికి అతీతమైనదేదో కలుగుతోంది అంతా తెలుస్తుంది ఏమీ తెలియడంలేదు అందలం యెత్తుకున్నారు బోయీలు. మెల్లగా మెల్లగా అలా అలా గాలిలో తేలిపోతున్నట్టు పల్లకీ తేలిపోతోంది. బోయీలకు మేనాను మోస్తున్నట్టుగాలేదు, వెంట వస్తున్న రాజభటులకు

భేదం

రవి ఉంటేనే వెలుగు
లేకుంటే చీకటుగు
కవి ఉన్నా, లేకున్నా
ఆతని కవితే
కొండంత వెలుగు

— ఆదిభట్ల రామప్రసాద్

గూడానడుస్తున్నట్టుగా అనిపించలేదు. పల్లకీ ఓరుగల్లు బాట దాటింది—

* * *

రాజధాని నగరమంతా అలంకరించి ఉంది. సర్వజ్ఞరావు సింగభూపాలుంగారు, ఉప్పరిగ మీద, నిలచి ఉన్నారు. వారి ప్రక్కన కవిసార్వభౌములు – నిలచి నగరు సౌరును పరికిస్తున్నారు. నగరు అంతఃపురం రాజప్రసాదమంతా వచ్చేవారు, పోయేవారితో సందడి సందడిగా ఉంది. కానుకలందించేవారు, ఆశీర్వదించేవారు కానుకలు తీసుకొని వెళ్ళేవారుగా, ఉన్నారు. విందులూ వినోద భాషణలు రకరకాలైన మనుష్యులు, వారి వారి అలంకరణలు, విలాసినీ మణులు, వారి సోయగాలూ వాటిని చూచేవారు, వేడుకలు చేసేవారు వాటిని చూచేవారుగా సందడిగా సంబరంగా ఉంది.

నగరు వాకిట పల్లకీ ఆగింది. చాలా మంది చూపులు అందలంలో అందులోనూ రాజప్రాసాదానిదా అందలం అందులోనుండి ఎవరు దిగుతున్నారా! అని ఆశ్చర్యంగానే చూచారు వారి ఆశ్చర్యం ఆశ్చర్యంగాక ఏమిటి ?! ఎవరు ?! ఆ పల్లకీలో నుండి ఆ విద్యుత్తేజం ఎవ్వరిదీ ? చూడగలుగుతున్నారు చూడాలనిపిస్తుంది, చూడలేక పోతున్నారు చూచినవారు చూచినట్టుగా అలాగే బొమ్మల్లా నోటమాట రాక ఉండిపోయారు. స్తంభించిపోయారు పోతనామాత్యుల వారి అర్ధాంగి మెల్లగా పల్లకీ దిగి, అటూ యిటూ పరకాయించి చూచారు పరిచారికలు పరుగు పరుగున వచ్చారు. నమ్రతగా నిలచిపోయారు ఆమె వంక అలా చూచి. నిస్సంశంగా దారి చూపారు ఆమె మెల్లగా అటు అడుగులు వేశారు సరిగ్గా ఈ దృశ్యాన్నే మందిరోపరితలం మీద ఉన్న శ్రీ సింగ భూపాలురు గూడా చూశారు. కనులు నులుముకున్నారు తిరిగి మరొకసారి చూచారు మళ్ళీ చూచారు ఊరక ఆయన మహారాజన్న విషయం మరచి ఆశ్చర్యంగా చూచారు

కవిసార్వభౌములు కూడా దాదాపు అదే స్థితిలో ఉన్నారు ఒక్కసారే ఒకరి వంక కొకరు చూచుకున్నారు. సింగభూపాలులంగారే ''సార్వభౌమా! ఆ అందలం దిగి మందిరం లోనికి పోతున్నది...'' ఆ తర్వాత ఏమనాలో ఆయనకు పాలుపోక మాట నంతటితో తుంచివేశారు.

ఆలోచనాలోకం నుండి వెలికివచ్చినట్టుగా కవిసార్వభౌములు చిరునవ్వు నవ్వుతూ: ''మహాప్రభూ! మా బావగారి జాణతనం. అహో అయిన అందలేదు బాలరసాల సాలనవ పల్లవ కోమల కావ్య కన్యకను ప్రౌఢను చేసి మనముందుంచారు, తిలకించమని. ఆమె మా చెల్లాయమ్మే! కానీ కానీ...ఏం చెప్పను. అలి నీలాలక పూర్ణచంద్రముఖి నేణాక్షి పవాళధర కలకంఠ నవపల్లవాంఘ్రియుగళ కంరేభ కుంభస్తని నిభేంద్రయానవరుణాంభోజాహస్త మహోత్పలగంధ మృగరాజ మధ్యమ వరవరావేను భ్రాంతిలోనో విభ్రాంతిలోనో పారవశ్యంలోనో పరవశంలోనో ఏలా ఏం చూస్తున్నానో ప్రభూ! ఆమెను చూస్తున్న వాలో...''

''అందుకేఅడుగుతున్నాను. ఆమె పోతనామాత్యుల భార్య, మీ చెల్లెలు ఆమెయే కదా?''

''ఆమె పోతనామాత్యుల అర్ధాంగమే కానీ! ఆ తేజోపుంజి పుంజామరుతి వడుమ, అకర కంకణ విక్వాణ రవళుల శబ్దంలో

ఆనీల కభరీభరచ్ఛాయ నా కన్నులు కప్పి వేసింది అహో బావా తపోధనా పోతనా ” శ్రీనాథుడింకా ఆశ్చర్యంలో పారవశ్యంలోనే ఉన్నాడు

సింగభూపాలులంగారు "కవీశ్వరా! మీ బావ సాధారణ హాలికుడు ఇంతటి మహదైశ్వర్యవంతులు ధరించలేని రాని ఆ నగలు కచ్చడాలు..." మాట పూర్తి కాకుండానే,

"మహాప్రభూ! ఆయన తపోధనంలో ఇవి యెట్లావంతు? రండి ప్రభూ అటుగా వెళ్లి దాపునుండి పరికించి పరిశీలించి, ఊహ కందుతాడేమో.." అంటూ ఇద్దరూ మందిరోపరితలం నుండి క్రిందికి దిగసాగారు.

ఆమె అందలం దిగి మంద మందంగా మందయానలా మత్తేభంలా అందంగా నడచి లోనికి సాగింది

పరివారికా జనానికి ఆమె వెంట నడవాలని వుంది. ఎందుకో బయంగా బెరుగ్గా సంకోచంగా ఉంది అది భయమా? కాదు! అందరి డెందాలో నూ ఏదో ఊహా హర్మ్యాల నుండి దిగివస్తున్న భావన కలుగుతుంది. అంతా ఆమెను చూస్తూనే ఉన్నారు చూడలేక పోతున్నారు. దాపుకు రావాలని ఆమెను పలుకరించి మీకేం కావాలని అడగాలని, అందరికీ కలుగుతుంది ఆమె యేదైనా అడుగుతుందేమో అందిద్దాం! ఆమె ఏపని చెప్తుందో వెంటనే చేద్దాం అన్న భావం అందరిలోనూ కూడకట్టుకొని గూడుకట్టుకొని ఉంది. ఆమె ఎవ్వరికీ ఏమీ చెప్పలేదు. ఏమీ అడుగలేదు. నడుస్తూంది. వారంతా ఆమె వెంట వస్తున్నారు.

సింగభూపాలులంగారి దేవేరులుండే తావుకు వెళ్ళిందామె. ఆమె యీమెను చూచింది. ఏదో తెలియని పరవశం భక్తి-గౌరవంకలుగుతున్నాయి ఆమె యింట ఆమెను చూచినప్పుడు పోతనామాత్యుల భార్య శ్రీనాథకవి సార్వభౌముల చెల్లెలు అన్నదే. యిప్పుడు! ఇప్పుడు అదికాదు. మరియేది? యేదో! ఆమె మాత్రం పోతనామాత్యుల భార్యే! కానీ ఆ తేజస్సు ఆ నడక, ఆ నడకలోని ఠీవి. ఆ రాజసం ఆనాడు లేదు, నిన్న పిల్చబోయినప్పుడు కూడాలేదు. పర్ణశాలలోనూ; అంతఃపురంలోనూ ఆమె రూపు రేఖలు మారిపోయాయా! ఉండే చోటును బట్టి ఆమె రూపం మారుతుందా. ఏవేవో ఊహాలు వస్తున్నాయి అలాగే మెల్లిగా వెళ్లి చేయూత యిద్దాం అనుకుంది ఎందుకో సంకోచం సందేహం కలిగింది పోతనామాత్యుల అర్ధాంగే చేయి అందిపుచ్చుకుంది. ఆమె కాచేయి తగులగానే ఒడలంతా ఏదో పులకరింపు ఏదో పారవశ్యం తనంత వారు లేరన్న అభిజాత్యం కలిగింది సింగభూపాలురంగారి భార్యామణికి

ఆ వేలు నందుకొని మెల్లగా ఒక ఉన్నతాసనం మీద కూర్చోపెట్టింది.

అంతలో దాసదాసీజనం పన్నీరుతెచ్చారు పసిడి పళ్లెరం తెచ్చారు! ఆమె ముందుంచారు సింగభూపాలమౌళి అర్ధాంగం దాసీలు పన్నీరు బోస్తుండగా ఆమెపాదాలు కడుగుతూ ఆ మంజీరాలు, ఆ కాలి అందెలు, ఆ కాలి పసిడి పావడాలు చూచి ఏమనాలో అవి ఎలాంటివో ఏమో, అలాంటివి ఉంటాయా అన్న ఆలోచనలోనే ఉండి కాళ్లు కడుగుతుండగా,

శ్రీనాథ సార్వభౌముడు శింగభూలురంగారు జంటగా వచ్చి ఆ దృశ్యం చూస్తూ వారి కనులు పావనమైనట్లుగా భావన కలిగింది. శ్రీనాథుని పెదవులు అప్రయత్నంగా

"పాల కడలి పాదాలు తడుప

పవ్వళించిన వాని

పాదాల నొత్తు పడతి పాదాలు

కడుగు భాగ్యమ్ము నీకె కలిగెనమ్మ!"

అన్నాడు.

వింటున్న సింగభూపాలురు తన భార్య కెంతటి భాగ్యం కలిగింది!? అన్న ఊహేగాని సామాన్యకవిభార్య పాదాలు నా పట్టమహిషి పట్టుకుందే! అన్న ఆలోచనేరాలేదు ఆయనకు ఆ క్షణం!

చుట్టూ వున్నవారు చూడ్డమేగాని వారికి ఏ యితర ఆలోచనా రాలేదు.

ఎందుకో తన చెల్లెలిని చూస్తుంటే భయం భక్తి. ఏమిటిది? ఏమవుతుంది? ఇది ఎలా సంభవం? అసలు ఇక్కడ యిప్పుడు ఏం జరుగుతుందన్న ఆలోచనలోనే గడిపి వుండబట్టలేక "అమ్మాయా! బావగారు భాగవతం ఏ ఘట్టం రాస్తున్నారే!?" అని అడిగాడు.

ఆమె మెల్లగా తలనెత్తి, నేనంతగా పట్టించుకోలేదు గాని అన్నయ్యా, రాత్రి వారి పాదాల దగ్గర కొంగు పరచుకొంటుండగా! రుక్మిణీ కళ్యాణంలోనిదే అనుకుంటా 'ఘనుడా భూసురు డేగెనో నడుమ... నడుమ – అదేమిటమ్మా! – ఆదే – అది. ఆ మార్గశ్రాంతుడై చిక్కెనో!" అని మననంచేస్తూ రాస్తున్నారు" అంది

వింటున్న శ్రీనాథుని ఒడలు పులకరించి "ధన్యోస్మి – అమ్మా! ధన్యోస్మి! చెల్లి! ధన్యోస్మి" అన్నాడు

ప్రక్కనేఉన్న సింగభూపాల భూకాంతుడు ఏదో తెలిసినట్లు తిరిగి తెలియనట్లు "ఏమిటి సార్వభౌమా! మీలోమీరే పారవశ్యమొందుతున్నారు?" అని అడిగారు

"లోకంలోని ప్రాణికోటిలో ఎందరి కందుతుంది ప్రభూ ఈ అదృష్టం, ఈ అవకాశం – నేను మందిరోపరితలం నుండి దిగుతూనే కొందల మందాను ఇప్పుడిప్పుడే, తేరుకొని ఈ జడ జగత్తులోనికి నారకాయరంగంలోనికి వస్తున్నాను. ఆః అన్నట్లు – అమ్మా! మహారాణీ! మా చెల్లాయమ్మను, వేగం యిల్లు చేర్చే ఏర్పాట్లు చేయండి ఎంత శీఘ్రంగా వెళితే అంత వైభవము మా బావగారు



అవలిఘట్టంలోని కాయత్రి పహాతారు'' అన్నాడు శ్రీనాధ కవిసార్వభౌముడు. ఆయనకు ఒకవంక ఆనందం, ఒకవంక తృప్తి, ఒకవంక యేదో తెలియని ఆవేశం కలుగుతూ ఉంది.

''అదేమి ? కవిగారూ ! రాక రాక మాపాలికి వచ్చేసిన మీ చెలిలిగారిని యింత వైశమ్య అనుపమని ఆశిస్తున్నారు, ఇది భావ్యమా ?'' అని అడిగింది మహారాణి.

''అమ్మా ! మీకు తెలియదు ఆమె కందిం చాలనుకున్న లాంఛనాలు అందిచవండి. ఆమె యిక్కడ ఉండడంవల్ల మీకు మీ కార్యాలేమి సాగవు. విన్నరూ వారి వారి కర్యాలను సక్రమంగా నిర్వర్తించరు. ఆమె యిక్కడ ఉండడంవల్ల అక్కడ మా బావగారు రామ నామం జపిస్తూ ఊరక యెదురుచూస్తూ ఉంటారు. గంటం ఆకుమీద అకరం విదిలించడానికి వీలు లెదు.''

''అదేమి ? మహాశయా !'' అన్నారు దేవేరులు.

దేవతా వస్త్రాలు

''అంతే మహారాణీ ! చెల్మాయి ధరించి వచ్చిన ఆభరణాలు అలంకారాలు, రుక్మిణి అమ్మవారు పెళ్ళికి పోతూ అలంకరించుకోవల సినవి. ఆహా ! బావా ! నీవెంతటి మహా సాధకుడవు మహా ఋషివయ్యా, మహా శక్తివంతమైన తాపసివి. మహానుభావుడవు. సాధకుడవు.''

''మహాకవీ! మీరంటున్నదీ మీ భావావేశం మాకు అర్థం కావటం లేదు'' అన్నారు సింగభూపాలంగారు.

''నిజమేమహాప్రభూ! ఇలాంటి సంఘటన ఇలాంటి వస్త్రాల సీయడం, తొల్లి త్రేతా యుగంలో అత్రి ఆశ్రమంలో అనసూయాదేవి సీతామహాలక్ష్మికి తన తపస్సుతో సాధనా శక్తితో నారబట్టలు సృష్టించి యిచ్చింది అవి కట్టుకొనే వనవాసం చేసిందామె.

ఇప్పుడు మా బావనా చెలెలికి కళ్యాణ వస్త్రాలు, ఈ దేవతా వస్త్రాలు యిచ్చాడు. అవి యిచ్చే భాగ్యం, వాటిని ధరించే భాగ్యం అందరికీ అందదు'' అన్నాడు శ్రీనాధుడు.

మహాకవులేదో అంటున్నారని అంతా వింటూ వున్నారు ఆ తర్వాత సర్వజ్ఞ రావు సింగమహీపాలరంగారు శ్రీనాధ కవిసార్వ భౌములతో మెల్లగా అన్నారు –

''ఇంక భాగవతం సరాంకితం నాకు అంకితం కావడం...''

''లేదు మహాప్రభూ !
పలికెడిది భాగవతం
పలికించెడు వాడు రామభద్రుండట
పలికిన భవహరమగు
పలుకను వేరొండుగాధ- పలుకగనేలా ''

ఆ తర్వాత అందలం అందంగా మందంగా రాజమర్యాదలతో ఒంటిమెట్ట బాట సాగి పోయింది రాజ మందిరం అంతా వాకిట నిలచి చూస్తూ వుంది.